క్లుప్తంగా

ప్రతి ఒక్కరికి రక్తపరీక్షలు చేయించండి



ఎంఎల్‌హెచ్‌పీలకు అవగాహన కల్పిస్తున్న సిద్ధయ్య

లింగాల : జ్వరం వచ్చిన ప్రతి ఒక్కరికి రక్తపరీక్షలు చేయించాలని సబ్‌యూనిట్ అధికారి సిద్దయ్య తెలిపారు. గురువారం లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎంఎల్‌హెచ్‌పీలకు, ఆరోగ్య కార్యకర్తలకు వెక్టార్ కంట్రోల్, ఫ్రైడే -డ్రైడే యొక్క ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ప్రజలు దోమకాటుకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమకాటు వల్ల మలేరియా, డెంగీ, చికెన్ గూన్యా, బోదకాలు, మెదడువాపు వంటి వ్యాధులు సంభవిస్తాయన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ కుసుమకుమారి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహుమతుల పంపిణీ



విద్యార్థులకు నగదు బహుమతిని అందిస్తున్న యర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ఎర్రగుంట్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం సాక్షి మీడియ గ్రూప్ డైరెక్టర్ యర్రంరెడ్డి ఈశ్వరప్రసాద్‌రెడ్డి తన తల్లి దండ్రులు జ్ఞాపకార్థం రూ.10,116 నగదు బహుతులు అందిస్తున్నారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామాంజనేయరెడ్డి తెలిపారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 2023–24 విద్యా సంవత్సరం పదిలో అధిక మార్కులు సాధించిన యోగేశ్వరకు రూ.10,116 నగదు బహుమతిని యర్రంరెడ్డి శ్రీధర్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు.

ఘనంగా సీతారాముల కల్యాణం



సీతారాముల కళ్యాణాన్ని నిర్వహిస్తున్న వేదపండితులు

లింగాల : ఎగువపల్లెలో ఆలయ వార్షికోత్సవ సందర్భంగా గురువారం సీతారాముల కల్యాణం ఘనంగా నిర్వహించారు. అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. రామభజనలతో గ్రామోత్సవం నిర్వహించారు.

భవితకు అల్ట్రాసోనిక్ టెన్స్ మిషన్ వితరణ

వేంపల్లె : స్థానిక భవిత దివ్యాంగ కేంద్రానికి అల్ట్రాసోనిక్ టెన్స్ మిషన్ వితరణ చేసినట్లు ఐఈఆర్టీ యశోద తెలిపారు. గురువారం ప్రొద్దుటూరుకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు వెంకట రమణయ్య జ్ఞాపకార్థం ఆయన సతీమణి ఉమాదేవి ఈ పరికరాన్ని ఎంఈఓలు జాఫర్, స్టాలిన్‌ల చేతుల మీదుగా అందజేశారు. సెల్రబ్రల్ పాలసీ కలిగిన చిన్నారులకు కండరాల నొప్పి ఉపశమనం కోసం దీన్ని ఉపయోగిస్తారు.

సీఐగా బాధ్యతలు చేపట్టిన పురుషోత్తంరాజు



వల్లూరు(చెన్నూరు) : చెన్నూరు అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పురుషోత్తంరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండలంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగితే తనకు సమాచారం అందించాలన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ



సింహాద్రిపురం : మండలంలోని కోవరంగుట్టపల్లె ఉన్నత పాఠశాలకు ఇనుప గేటు, 20 కుర్చీలు, 20 స్టడీ కుర్చీలు వితరణగా అందజేశారు. గురువారం నేత్ర వైద్యులు లక్ష్మణస్వామిరెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా వారి బంధువులు వితరణగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ జాఫర్, ప్రధానోపాధ్యాయుని లక్ష్మీరమణమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని భాకరాపురం జగన్ క్యాంపు కార్యాలయంలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధరరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్ప తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఆయా పాఠశాలల్లో వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ వైఎస్సార్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ మల్లేశ్వరి జెండాను ఎగురవేశారు.

పులివెందుల రూరల్ : పట్టణంలోని వెంకటప్ప ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అడ్మిన్ ఇన్‌చార్జి విజయ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ సుహాసినిల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. డీఎస్పీ మురళీనాయక్, అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో సీఐలు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎంపీడీఓ వెంకటేశ్, ఎంవీఐ ప్రసాద్‌లు వారి కార్యాలయంలో జెండాను ఎగురవేశారు. మెడికల్ కళాశాలలో సూపరింటెండెంట్ మల్లేశ్వరి జాతీయ జెండాను ఎగురవేశారు. జేఎన్టీయూ కళాశాల, ఏపీకార్ల్, అగ్రికల్చర్ కళాశాలలో వేడుకలను నిర్వహించారు.

సింహాద్రిపురం : స్థానిక రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ గుర్రప్ప, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తులసి నాగప్రసాద్‌లు జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జెండాను ఎగురవేశారు. అనంతరం విద్యార్థులు భారీ మువ్వన్నెల జెండాతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు.

చక్రాయపేట : స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు విజయకుమారి, ఎంపీడీవో కార్యాలంలో ఎంపీపీ మాధవీబాలకృష్ణ, ఎంపీడీవో సోమశేఖర్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణయ్య, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రంతుబాషాలు జెండాలను ఎగురవేశారు. జడ్పటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి హాజరయ్యారు.

వేముల : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చల్లా గంగాదేవి, జడ్పీటీసీ వెంకట బయపురెడ్డిలు జెండాను ఎగురవేశారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఇందిరారాణి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌లు జెండాను ఎగురవేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. మండలంలోని తుమ్మలపల్లె సమీపంలో ఉన్న ఎస్ఎంఎస్ కంపెనీలో చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సొదాగర్, ప్రాజెక్టు ఇన్‌చార్జి చౌదరి, మైనింగ్ డీజీఎం జీఎస్ రావు తదితరులు జాతీయ జెండా ఎగురవేశారు.

వేంపల్లె : మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు , ప్రైవేట్ సంస్థలు, రాజకీయ, వివిధ సంఘాల నేతలు ఘనంగా జెండా వందనం చేశారు.



సింహాద్రిపురంలో మువ్వన్నెల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ చైర్మన్ సతీష్‌రెడ్డి, ఎంఈఓలు తహసీల్దార్, పోలీస్‌స్టేషన్, పంచాయతీ, ఎంపీడీఓ, లైబ్రరీ, జడ్పీ బాలికల, బాలుర ఉన్నత పాఠశాలలు, ప్రభుత్వ డిగ్రీ ఉర్దూ జూనియర్ కళాశాలల్లో, మండల పరిధిలోని వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఇడుపులపాయ ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీ క్యాంపస్‌లో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమంలో అకాడమిక్ డీన్ రత్నకుమారి, తదితరులు పాల్గొన్నారు.

లింగాల : మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ రమాదేవి, తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ త్రిభువన్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఏస్ఐ వెంకటేశ్వర్లు జెండా వందన చేశారు. వివిధ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

తొండూరు : మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ రామచంద్రుడు, ఎంపీడీఓ విశ్వప్రసాద్, ఎస్ఐ పెద్దఓబన్న, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మురళీధర్ రావు, సచివాలయం వద్ద సర్పంచు రాజేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు జెండాను ఎగురవేశారు.

కమలాపురం : మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంట మున్నవ్వెల జెండాను ఎగురవేశారు. స్థానిక బాలయోగి గురుకుల పాఠశాల, మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి జాతీయ జెండా ఎగురవేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు మహ్మద్‌సాదిక్, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, వైఎస్ ఎంపీపీ చెన్నకేశవరెడ్డి జెండా ఎగురవేశారు. మండలస్థాయి అధికారులు, ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రిన్సిపాల్ బి.వెంకటేశ్వర్లు జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, సచివాలయాల్లో జెండా ఎగురవేశారు. చిన్నచెప్పలి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని కె.పూజిత ప్రథమ స్థానంలో నిలిచినందకు ఎంపీటీసీ ఎస్. నాగసులోచనా జగన్‌మోహన్‌రెడ్డి రూ.5000 నగదు బహుమతి వితరణ చేశారు.

పెండ్లిమర్రి : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వరలక్ష్మి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ అనూరాధ, పోలీసుస్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ సుజాతలు జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామ సచివాలయాల్లో, పాఠశాలల్లో జెండా ఎగురవేశారు.

వల్లూరు : ఎంపీడీవో, ఎంఈవో, వ్యవసాయ శాఖ, స్త్రీ శక్తి భవనం వద్ద మాజీ జడ్పీటీసీ అబ్బిరెడ్డి వీరారెడ్డి, జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య జండాకు వందన చేశారు. అనంతరం ఎంపీడీవో జయశ్రీ ఆధ్వర్యంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాల్లో వివిధ శాఖల అధికారులు, వైఎస్ఆర్ సీపీ నేతలు పాల్గొన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఏఈ సుబ్బరాయుడు జండా వందనం చేశారు.

వీరపునాయునిపల్లె : అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో జాతీయ జెండాను ఎగిరవేసి జెండా వందనం చేశారు. ఎస్ఐ మంజునాథ్, తహసీల్దార్ లక్ష్మీదేవి, మండల అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డిలు వారి కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. 22 గ్రామ పంచాయతీల్లో గ్రామ సర్పంచులు జెండావందనం చేపట్టారు. తంగెడుపల్లె పంచాయతీలో పంచాయతీ కార్యదర్శి రమేష్ విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

వల్లూరు(చెన్నూరు) : తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జీవన్ చంద్రశేఖర్, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్.వెంకటసుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జమ్మలమడుగు : స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఎమ్మెల్యే సి.ఆదినారాయణరెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మతో కలిసి జెండావందనం చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్, డీఈ బాల మల్లేషు, తదితరులు పాల్గొన్నారు

ఎర్రగుంట్ల : మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, తహసీల్దార్ శోభనబాబు, డిప్యూటీ తాహసీల్దార్ తేజశ్విని, వీఆర్‌ఓలు, ఈఓపీఆర్డీ రంతుల్లయ్యలు వారివారి కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలల్లో ఆయా హెచ్‌ఎంలు జెండాను ఎగుర వేశారు. ఎస్‌ఈబీ కార్యాలయంలో సీఐ లీలారాణీ, పోలీస్‌స్టేషన్‌లో సీఐ నరేష్‌బాబు, కలమల్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తిమోతీ జెండాను ఎగురవేశారు. సచివాలయాలలో సెక్రటరీలు, చిలంకూరు, ఎర్రగుంట్ల పీహెచ్‌సీ కేంద్రాలలో ఆయా డాక్టర్లు జెండాను ఎగుర వేశారు. అలాగే ఆర్టీపీపీ పరిపాలన విభాగంలో ఆర్టీపీపీ సీఈ గౌరీపతి జాతీయ జెండాను ఎగుర వేశారు.

కొండాపురం : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ లక్ష్మీదేవి జాతీయజెండాను ఎగరవేశారు. అన్ని పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వ పాఠశాలలో వేడులను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగప్రసాదు, ఎంఈఓలు ఓబులేసు, రామయ్యలు పాల్గొన్నారు.

మైలవరం : స్థానిక సచివాలయంలో సర్పంచ్ జయశ్రీ జెండా ఎగరవేశారు. కార్యక్రమంలో వద్దిరాల పంచాయతీ సెక్రటరీ దేవరకొండ పవన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరు : ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తహసీల్దారు రామకుమారి, సీఐ దస్తగిరి వారి క్యార్యాలయాల్లో జెండా వందనం చేశారు.

పెద్దముడియం : మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో 78వ స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుబ్బారావు, తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో వెంకటసుబ్బయ్య, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణయ్యలు జెండా వందనం చేశారు.



పులివెందులలో డీఎస్పీ కార్యాలయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న డీఎస్పీ



పులివెందుల : జాతీయ జెండాను ఎగురవేస్తున్న మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి



వేములలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ, జడ్పీటీసీ, తదితరులు



వేముల : విజేతలకు బహుమతులను ప్రదానం చేస్తున్న చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సొదాగర్



వేంపల్లె : ఆర్కేవ్యాలీలో జెండావందనం చేస్తున్న డైరెక్టర్, తదితరులు



కమలాపురంలో జెండా వందనం చేస్తున్న ఎమ్మెల్యే చైతన్యరెడ్డి



జమ్మలమడుగులో జెండావందనం చేస్తున్న ఎమ్మెల్యే, చైర్‌పర్సన్



ఎర్రగుంట్లలో జెండాను ఎగురవేస్తున్న చైర్మన్ హర్షవర్ధన్‌రెడ్డి



లింగాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎంపీపీ రమాదేవి



కొండాపురంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎపీపీ లక్ష్మీదేవి



వల్లూరు : ఎంపీడీవో కార్యాలయం వద్ద జండాను ఎగుర వేస్తున్న జడ్పీటీసీ వెంకటసుబ్బయ్య



పెండ్లిమర్రి : జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ అనూరాధ



ముద్దనూరులో జాతీయ జెండా ఎగురవేస్తున్న సీఐ దస్తగిరి



చక్రాయపేట : ఎంపీడీవో కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎంపీపీ మాధవీబాలకృష్ణ, జడ్పీటీసీ



చెన్నూరులో జెండాను ఎగుర వేస్తున్న చీర్ల సురేష్‌యాదవ్



వీఎన్‌పల్లె : బుసిరెడ్డిపల్లెలో జెండా వందనం చేస్తున్న సర్పంచు లింగారెడ్డి అనూరాధ



తొండూరు : జూనియర్ కళాశాలలో జెండాను ఎగురవేస్తున్న ప్రిన్సిపాల్



పెద్దముడియంలో జెండాకు వందనం చేస్తున్న ఎస్ఐ సుబ్బారావు

ప్రతిభా పురస్కారాలు



మంత్రి ఫరూక్ నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న వేముల మెడికల్ ఆఫీసర్ ఎస్.శరణ్య



కరీముల్లా ఫైర్‌మెన్, కమలాపురం



ఎం.శ్రీలత, ప్రాజెక్టు ఆఫీర్, ఐసీడీఎస్, పులివెందులు



టీకే మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎర్రగుంట్ల



డి.సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటీ ఇంజనీర్, పులివెందుల



బీవీ కృష్ణయ్య, ఎస్ఐ లింగాల



సి.శంకర్‌రెడ్డి, సీఐ పులివెందుల



మునుద్దీన్, ఎస్ఐ ముద్దనూరు

సెల్‌ఫోన్ తక్కువ వాడితే విజ్ఞానం పెరుగుతుంది

సింహాద్రిపురం : సెల్‌ఫోన్లతో ఎంత ఉపయోగమో.. అంతే అనర్థమని, సెల్‌ఫోన్ తక్కువగా వాడితే విజ్ఞానం పెరుగుతుందని, ఎక్కువగా వాడితే అనర్థానికి దారితీస్తుందని ఎస్ఐ తులసి నాగప్రసాద్ తెలిపారు. గురువారం టీనేజీ విద్యార్థులు పబ్జీ గేమ్ ఆడుతూ ఆయన కంట పడటంతో వాహనాన్ని ఆపి విద్యార్థులను, వారి తల్లి దండ్రులను పిలిపించి మాట్లాడారు. చిన్నపిల్లలకు సెల్‌ఫోన్లు ఇచ్చేటప్పుడు వారు ఏమి చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలన్నారు. సెల్‌ఫోన్ చూడటంతో పాటు గేమ్స్ ఆడటం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనమవుతుందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తుపై దృష్టి పెట్టి శ్రద్ధగా చదివేవిధంగా చూడాలన్నారు. నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు.



విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్సై నాగ ప్రసాద్

విద్యార్థుల సాహసం

జమ్మలమడుగు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పర్యాటక కేంద్రమైన గండికోటలో పట్టణానికి చెందిన సాయి పరమేశ్వర డిగ్రీ కాలేజికి చెందిన విద్యార్థులు సాహసాన్ని ప్రదర్శించారు. షామీర్‌బాషా, మస్తాన్‌లు పెన్నానదికి వంద మీటర్ల ఎత్తులో రోప్‌వే ద్వారా జాతీయ జెండాను ఎగురవేసి తమ దేశభక్తి చాటుకున్నారు. విద్యార్థుల దేశభక్తిని పర్యాటకులు అభినందించారు. కార్యక్రమంలో కాలేజి కరస్పాండెంట్ పాల నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గండికోటలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న విద్యార్థులు

గురుకుల పాఠశాలా.. మజాకా

తొండూరు : తొండూరు బాలయోగి గురుకుల పాఠశాలలో జరుగుతున్న పరిణామాలు చూస్తే పాఠశాలా.. మజాకా అంటూ పలువురు చర్చించుకుంటున్నారు. ఒకప్పుడు తొండూరు గురుకుల పాఠశాలలో మా పిల్లలను చేర్పిస్తామంటూ విద్యార్థుల తల్లిదండ్రులు అధికారుల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగేవారు. ఇప్పుడు అక్కడ వ్యవహరిస్తున్న సిబ్బంది తీరును చూసి మా పిల్లలను ఈ పాఠశాలలో ఎందుకు చేర్పామా అంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాలుగు రోజుల క్రితం గురుకుల పాఠశాలలోకి అఘంతకుడు గోడ దూకి వెళ్లి విద్యార్థినుల గదుల వద్ద కేకలు వేస్తూ భయభ్రాంతులకు గురిచేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విలేకరులు పాఠశాల ప్రిన్సిపాల్‌ను వివరణ అడుగగా పాఠశాలలో ఇటువంటి సంఘటన జరుగలేదన్నారు. గుర్తు తెలియని వ్యక్తి కాంపౌండ్ వాల్ వద్ద ఉంటే సిబ్బంది చూసి అరవడంతో వెళ్లిపోయాడని సమాదానం ఇచ్చారు. అలాగే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ప్రొటోకాల్ పాటించకుండా ఇష్టానుసారంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారని ఎంపీపీ, జడ్పీటీసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రిన్సిపాల్‌ను తొలగించాలి

స్థానిక అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో రక్షణ కరువైందని వెంటనే ఆ పాఠశాల ప్రిన్సిపాల్‌ను తొలగించాలని అఖిలభారత విద్యార్థి సమైఖ్య జిల్లా కార్యదర్శి వలరాజు తెలిపారు. ఆయన తొండూరులో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశం మాట్లాడారు. నాలుగు రోజుల క్రితం ఆ పాఠశాలలోకి అఘంతకుడు చొరబడి విద్యార్థినుల గదుల వద్దకు వచ్చాడంటే పాఠశాల సిబ్బంది ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారన్నారు. డీసీఓ వెంటనే స్పందించి విచారించాలని డిమాండ్ చేశారు. లేకపోతే విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి పాఠశాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.